అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 10 డిసెంబర్ 2022 పేజీలు : 04




# సాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా ఆర్థిక సహాయం అందించిన గవర్నర్



ఆర్థిక సహాయం అందజేస్తున్న గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్

**అనంతపురం, డిసెంబర్ 9 ప్రభాతవార్త బ్యూరో**

మాజీ సైనికుల, వారి కుటుంబ సహాయార్థం సాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా శుక్రవారం రాజ్‌భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ తమవంతు విరాళాలని అందించారు. ఈ కార్యక్రమంలో విశిష్ట సేవలను అందించినందుకుగాను అనంతపురం జిల్లా సైనిక సంక్షేమ అధికారి కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా నిచేస్తున్న యస్.గిరిష్‌ని ఘనంగా సన్మానించి ప్రశంస పత్రాము అందించారు. ఈ కార్యక్రమంలో విశిష్ట సేవలను అందించినందుకు గ్రామ జిల్లా సైనిక సంక్షేమ అధికారి కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న యస్.గిరిష్‌కి ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రం అందించారు. ఈ కార్యక్రమంల రాష్ట్ర హోం మినిస్టర్ తానేటి వనిత, ప్రిన్సిపాల్ సెక్రెటరీ టు హోం హరీష్‌కుమార్ గుప్తా, సైనిక సంక్షేమ శాఖ డైరెక్టర్ బ్రిగేడియర్, వి.వెంకటరెడ్డి తదితర ప్రముఖులు హాజరయ్యారు.

# గతంలో పార్టీకి దూరంగా ఉన్న వారికి ప్రాధాన్యం ఇస్తాం

- బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల పార్టీ వైసీపీ - ఇదేం ఖర్మ చంద్రబాబు కార్యక్రమం పేరు వినడం అంటూ విమర్శ - జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి





మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి పుష్పగుచ్ఛాలు ఇచ్చి స్వాగతం పలుకుతున్న మంత్రి ఉషాశ్రీచరణ్, విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**కళ్యాణదుర్గం, డిసెంబర్ 9 ప్రభాతవార్త**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్థాపించినప్పటి నుంచి పనిచేసిన నాయకులు, కార్యకర్తలను పార్టీలోకి తీసుకుని ప్రాధాన్యత ఇస్తామని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం మంత్రి ఉషాశ్రీ చరణ్ వ్యక్తిగత కార్యాలయంలో నియజకవర్గపు సమీక్ష సమావేశం నిర్వహించారు. నాయకులు కార్యకర్తలు అభిప్రాయాలను సేకరించారు. అనంతరం విలేకర్లు సమావేశంలో మాట్లాడుతూ.. 2109 ఎన్నికల ముందు పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర మ్యాన్యుఫెస్టో ద్వారా ప్రజల మనసులో ముద్ర వేయించుకున్నారన్నారు. అందుకే 2019 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చామ న్నారు. ప్రజల కష్టాలు దగ్గరి నుంచి చూసి అన్ని వర్గాలను అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేశారన్నారు. బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు న్యాయం చేస్తున్న పార్టీ వైఎస్ఆర్‌సిపి, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే అన్నారు. 2024 ఎన్నికలే లక్ష్యంగా 175 సీట్లు టార్గెట్‌గా నియోజకవర్గ పార్టీ ప్రతిష్ఠతపై సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో రీజనల్ కోఆర్డినేటర్లు, నియోజకవర్గాల పరిశీలకులు పార్టీ పరిస్థితులపై ఎప్పటికప్పుడు నివేదికలు ఇస్తున్నారని, వీటి ద్వారా పార్టీని పటిష్ఠపరిచేటువంటి విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతి పార్టీలోనూ అసంతృప్తి అనేది సహజమన్నారు. మా పార్టీల ఇలాంటి వాటికి తావు లేదని అందరినీ కలుపుకుని 2024లో సీఎం వైఎస్ జగన్ ముఖ్యమంత్రిచేస్తామని ధృమా వ్యక్తం చేశారు. తెలుగు దేశం పార్టీ అధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమం వినడానికి మనకేమీ ఖర్మ అనేలా ఉందని ఎద్దేవా చేశారు. బిసిల ద్రోహిచంద్రబాబు అని అన్నారు.

# బిసిల గురించి మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదు

- ఒకేసారి 80 మంది ఎమ్మెల్యేలను అసెంబ్లీకి పంపింది టీడీపీనే
- స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్ తీసుకొచ్చింది చంద్రబాబే
- దానిని తుంగలో తొక్కిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుంది
- అధికారం లేని పదవులు, కార్పొరేషన్లు ఎందుకు
- ప్రభుత్వాన్ని నిలదీసిన మాజీ మంత్రి పరిటాల సునీత



మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

**అనంతపురం, డిసెంబర్ 9 ప్రభాతవార్త బ్యూరో**

ఒకప్పుడు అగ్రవర్ణాలకే అధికారం అన్న విధానంలో ఉన్న రాజకీయాల్ని.. బిసిలు లేకుండా పదవులు లేవన్న విధంగా మార్పు తెచ్చింది తెలుగు దేశం పార్టీనేనని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. వైసీపీ నాయకులు చేపట్టిన జయహో బిసి సభ మీద ఆమె తీవ్రంగా స్పందించారు. అసలు వైసీపీకి బిసిల పేరెత్తే నైతిక హక్కు లేదన్నారు. గతంలో చంద్రబాబు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు తెస్తే జగన్ వచ్చాక 20 శాతానికి తగ్గించారని ఆగ్రహంవ్యక్తం చేశారు. అసలు గతంలో బిసిలకు ఎమ్మెల్యే సీటు అంటే ఆశ్చర్యంగా చూసేవారని, అలాంటి సమయంలో ఏకంగా 80 మంది బిసిలను ఒకేసారి అసెంబ్లీకి పంపిన ఘనత టిడిపికే దక్కుతుందన్నారు. బిసిలకు తెలుగు దేశం పార్టీకి విడదీయరాని బంధం ఉందన్నారు. గతంలో బిసి కార్పోరేషన్లు తీసుకొచ్చిన 12 వందలకోట్లు బడ్జెట్ కేటాయిస్తే.. ఇప్పుడు కేవలం కార్పోరేషన్లకు చైర్మన్లు, డైరెక్టర్లు మాత్రమే ఉన్నారన్నారు. అక్కడ నిధులు కాదు కదా కనీసం చైర్మన్లు కూర్చేనేందుకు కుర్చీలు కూడా లేవన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ కార్పోరేషన్‌కు ఎంత నిధులు కేటాయించారో చెప్పగలరా అని ప్రశ్నించారు. అదే తెలుగు దేశంపార్టీ గర్వంగా రుణాలు ఇచ్చి వారి అభ్యున్నతికి కృషి చేసిందని చెప్పారు. మరోవైపు చేతి వృత్తి దారులకు పనిముట్లు అన్నది పూర్తిగా పక్కకు పెట్టారన్నారు. అలాగే బిసిలకు మంత్రి పదవులు, ఇతర పదవులు ఇస్తున్నామని ఘనంగా చెబుతున్నా.. అసలు ఏ ఒక్క బిసి నేతకైనా వారి శాఖలో నిర్ణయం తీసుకునే అధికారం ఉందా అని ప్రశ్నించారు. కనీసం జగన్‌రెడ్డి, సజ్జలకు తెలియకుండా చిన్ననిర్ణయం తీసుకోగలరా అని నిలదీశారు. అధికారం లేని పదవులు ఎందుకని, అవి అలంకార ప్రాయంగా మాత్రమే ఉన్నాయన్నారు. ఇప్పుడు ఎన్నికలొస్తున్నాయని బిసిలను ప్రసన్నం చేసుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నారని విమర్శించారు.

# సచివాలయం ఉద్యోగులు బాధ్యతతో పనిచేయాలి - జిల్లా కలెక్టర్

- నిర్లక్ష్యం వహించిన 12 మంది ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, నలుగురు అమేనిటిస్ కార్యదర్శులకు నోటీసులు



సమీక్షాసమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

**గుంతకల్లు టౌన్, డిసెంబర్ 9 ప్రభాతవార్త**

సచివాలయం ఉద్యోగులు బాధ్యతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేసే బాధ్యత ఉద్యోగులపై వుంటుందన్నారు. అయితే కొంత మంది ఉద్యోగులు వచ్చామా వెళ్లామా అన్న చందంగా వ్యవహరిస్తూ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అలాంటి వారిని ఉపేక్షించేదిలేదన్నారు. శుక్రవారం స్థానిక పరిటాల శ్రీరాములు కళ్యాణమండపంలో నవరత్నాలు - పేదలందరికి ఇళ్లు, నాడు - నేడు, విద్యపై అసిస్టెంట్ జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌తో కలిసి మిగతా 3 లో

# ఉరవకొండ వైసీపీలో వర్గపోరు సమసి పోయేదెప్పుడో..!

-చిన్న చిన్న కార్యక్రమాల్లోనూ బయటపడుతూ వస్తున్న నేతల మధ్య విభేదాలు
-సంవత్సరాల కాలంగా పట్టించుకోని అధిష్టానంపై గుర్రుగావున్న కార్యకర్తలు
-ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో సమీక్షలతో ప్రయోజనమేంటంటున్న కేడర్?
-నేతలందరూ ఒక్క తాటిపైకి రాకుంటే వచ్చే ఎన్నికల్లో పార్టీకు తీరని నష్టం



వై.విశ్వేశ్వరరెడ్డి



వై.శివరామిరెడ్డి



వై.మధుసూదన్‌రెడ్డి

**ఉరవకొండ, డిసెంబర్ 9 ప్రభాతవార్త**

నియోజకవర్గంలో వైసీపీ నేతల మధ్య వర్గపోరు రోజు రోజుకూ తారాస్థాయికి చేరుతూ వస్తోంది. గ్రామ గ్రామాణ పార్టీ కేడర్ గ్రూపులుగా విడిపోతుండటంతో వచ్చే ఎన్నికల్లో వర్గపోరు పార్టీపై తీవ్ర ప్రభావం చూపుతుందని స్పష్టమౌతోంది. మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్‌గా కొనసాగుతుండగా సీనియర్ నాయకులు వై.శివరామిరెడ్డి ఎమ్మెల్సీగా ఉన్నారు. వీరితోపాటు మాజీ ఎమ్మెల్యే సోదరుడు వై.మధుసూదన్‌రెడ్డి పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగుతున్నారు. అయితే ఈ ముగ్గురు నేతల అనుచరులు, అభిమానులు గ్రూపులుగా విడిపోయి నియోజకవర్గంలో కార్యకలాపాలు కొనసాగిస్తూ వస్తున్నారు. పార్టీ ఇంచార్జ్‌గా ఉన్న వై.విశ్వేశ్వరరెడ్డికే అదిష్టానం అత్యధిక ప్రాధాన్యతనిస్తూ ఇతర నాయకులను పట్టించుకోవడంలేదంటూ వై.శివ రామిరెడ్డి, వై.మధు సూదన్‌రెడ్డి వర్గీయులు అధిష్టానంపై గుర్రుగా ఉంటూ ఎవరికివారు వేరువేరుగా కార్యక్రమాలు చేస్తూ వస్తున్నారు. పార్టీ ఆవిర్భావం మోదలు అధికారంలోకి వచ్చే వరకు కూడా వై.విశ్వేశ్వరరెడ్డే పార్టీకు నాయకత్వం వహిస్తున్నారని అలాంటప్పుడు ఆయనకు ప్రాధాన్యతనివ్వడంలో తప్పేంటని ఆయన వర్గీయులు చెబుతున్నారు. ముఖ్యంగా ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, మిగతా 4 లో

# పదోన్నతులపై పైరవీలకు చోటు

- ప్రయాణమే ప్రాణాపాయంగా మహిళా అధికారులు
- 63 మందికి డిప్యూటీ తహశీల్దార్‌లుగా పదోన్నతులు
- ఏకనిర్ణయాలతో అర్హుల్లో అసంతృప్తి



**అనంతపురం కలెక్టరేట్, డిసెంబర్ 09, ప్రభాతవార్త**

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇటీవల రెవెన్యూ శాఖలో జరిగిన పదోన్నతుల్లో సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వకుండా మహిళా అధికారులకు అనారోగ్యంతో ప్రయాణమే ప్రాణాపాయంగా ఉన్నప్పటికీ అధికారులు వాటిని పరిగణలోకి తీసుకోకుండా ఏక నిర్ణయాలు తీసుకోవడం పట్ల దూర ప్రాంతాలకు పదోన్నతులు కల్పించడం పదోన్నతి పొందిన అర్హుల్లో అసంతృప్తిని వ్యక్తపరుస్తున్నారు. ఇందులో భాగమే అర్హత కలిగిన 63మంది రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లకు సీనియర్ సహాయకులకు జగనన్న శాశ్వత భూ హక్కు, భూరక్ష పథకం క్రింద భూ రీసర్వేకు ఉప తహశీల్దార్లుగా పదోన్నతులు కల్పించారు. అయితే నవంబర్ 25న 31 మందికి, డిసెంబర్ 1న 32 మందికి పదోన్నతులు కల్పిస్తూ జాబితాలను విడుదల చేశారు. అయితే అనంత జిల్లాలో వారిని సత్యసాయి జిల్లాకు, సత్యసాయి జిల్లాలో వారిని అనంతపురం జిల్లాకు బదిలీ చేయడం ఏమిటా? అని పలువురు రెవెన్యూ అధికార వర్గాలు విమర్శిస్తున్నాయి. మొదటగా రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లకు, సీనియర్ సహాయకులు 132 మందితో సీనియారిటీ జాబితాను ప్రణాళిక ప్రకారం రూపొందించారు. భూ రీ సర్వే ఉప తహశీల్దార్‌లుగా పదోన్నతులు కల్పించే జాబితాలో 58 మందిని అనర్హులుగా ప్రకటించారు. వీరి నుండి అభ్యంతరాలను స్వీకరించిన తరువాత 23 మందికి అర్హత ఉన్నట్లుగా మరో జాబితాను విడుదల చేశారు. మొత్తంగా సీనియారిటీ జాబితాలో 63 మందిని ఎంపిక చేశారు. వీరిలో 31 మందిని సత్యసాయి జిల్లాకు బదలాయించారు. బదలాయించిన జాబితాలో పేర్లు ఎంపికలో పైరవీలు చోటు చేసుకున్నట్లు రెవెన్యూ వర్గాలు తెలుపుతున్నాయి. పదోన్నతుల్లో బదిలీల్లో సీనియారిటీని మిగతా 4 లో



ఎంఎల్‌సి, కొండూరు వేణు బేటీ దృశ్యం

# కొండూరు వేణుతో ఎంఎల్‌సి భేటీ

- విభేదాలు వీడి పనిచేద్దామన్న ఇక్బాల్

**హిందూపురం, డిసెంబర్ 9 ప్రభాతవార్త**

నియోజకవర్గం వైసిపి మాజీ సమన్వయకర్త, అసమ్మతి ముఖ్యనేత కొండూరు వేణుగోపాల్‌రెడ్డితో ఆ పార్టీ ఇన్‌చార్జ్, ఎంఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్ శుక్రవారం సాయంత్రం భేటీ అయ్యారు. హిందూపురంలో అసమ్మతి తీవ్రంగా వున్న నేపథ్యంలో వేణుకు చెందిన కోల్డ్ స్టోరేజికి వెళ్లి ఇక్బాల్ చర్చలు జరపడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. పార్టీ ఆవిర్భావం నుండి ముఖ్యనేతగా వున్న వేణుతో చాలా కాలంగా ఎంఎల్‌సికి విభేదాలు కొనసాగుతున్నాయి. 2019 ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా రిటైర్డ్ ఐపిఎస్ మహమ్మద్‌ఇక్బాల్‌ను ముఖ్యమంత్రి జగన్ ప్రకటించడంతో తదుపరి హిందూపురంలో పార్టీ నాయకులంతా వేణు నివాసంలో సమావేశమై గెలుపుకు పనిచేస్తామని మీడియా ఎదుట ప్రకటించిన విషయం తెలిసిందే. ఎన్నికల అనంతరం నాయకుల మధ్య మరలా విభేదాలు ఏర్పడి గ్రూపులుగా మారిపోయారు. రోజురోజుకు పెరుగుతూ రాష్ట్రంలోనే హిందూపురం వైసిపి వర్గాలకు నిలయంగా మారిందని చర్చ జరుగుతోంది. కొన్ని నెలల క్రితం వేణు బర్త్‌డే సందర్భంగా ఇక్బాల్ ఫోన్‌చేసి శుభాకాంక్షలు చెప్పడం జరిగింది. ఆ సమయంలోనే ప్రభుత్వ కార్యక్ర మమైన గడపగడపకు హాజరు కావాలని ఎంఎల్‌సి ఆహ్వానించినట్లు ప్రచారం మిగతా 4 లో

# వైకాపావి ఆర్భాటమే తప్ప అభివృద్ధి లేదు

- పెరుమాళ్ల జీవానందరెడ్డి





వైద్యసేవలను పిజెఆర్ పరిశీలిస్తున్న దృశ్యం, గుడి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

**గుత్తి, డిసెంబర్ 9 ప్రభాతవార్త**

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆర్భాటంగా హామిలు గుప్పించి అధికారం చేపట్టారే తప్పా అభివృద్ధి లేదని కేవలం ఆయన సొంత ప్రచారానికి మాత్రమే పరిమితమయ్యాడని పిజెఆర్ ట్రస్ట్ చైర్మన్, గుంతకల్లు నియోజకవర్గం టిడిపి నేత పెరుమాళ్ల జీవానందరెడ్డి విమర్శించారు. గుత్తి మండలంలోని తొండపాడు గ్రామంలో శుక్రవారం పిజెఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన నారమ్మతల్లి ఆలయం నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం తొండపాడు దేవస్థానం సమీపంలో నిర్వహిస్తున్న వైద్యశిబిరాన్ని పరిశీలించి అందిస్తున్న వైద్యసేవలపై ఆరా తీశారు. శిబిరంలో హాజరైన వారికి వైద్యసేవలు నిర్వహించాలని డాక్టర్లకు సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదాయ వనరులు సృష్టించలేని జగన్ ప్రభుత్వం మద్య పాన ఆదాయంపై ఆధారపడి అమ్మఒడి తదితర పథకాలకు వ్యయం చేస్తోందని విమర్శించారు. సంపద సృష్టించలేక వున్న ప్రకృతి వనరులను నాశనం చేయడం కేవలం జగన్‌కే దక్కుతుందని ఆయన విమర్శించారు. ఈ సైకో ప్రభుత్వం పోయి సైకిల్ ప్రభుత్వం రావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, పిజెఆర్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# పిల్లలకు సమాజంలో విలువలతో కూడిన సందేశం ఇవ్వాలి

- "మహిళలపై హింస వ్యతిరేక పక్షోత్సవాలు" శుభపరిణామం
- కేవలం రూ.2,340లతో నా కూతురు, రూ.36,000లతో నా కుమారుడి వివాహాలు - జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్



మహిళలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న కలెక్టర్ బసంత్‌కుమార్

**పుట్టపర్తి, డిసెంబర్ 09, ప్రభావార్త**

తల్లిదండ్రులు తమ జీవిత కాలంలో పిల్లలకు ఎక్కువ సమయం కేటాయించడంతో పాటు వారికి సమాజంలో విలువలతో కూడిన సందేశాన్ని ఇవ్వాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ సూచించారు. శుక్రవారం ఉదయం పుట్టపర్తిలోని ఎంపిడిఓ కార్యాలయం నందు ఐసిడిఎస్, వైద్యఆరోగ్య శాఖల ఆధ్వర్యంలో "ప్రపంచ స్త్రీలపై జరిగే హింస వ్యతిరేక పక్షోత్సవాల" కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్, అడిషనల్ ఎస్‌పి రామకృష్ణప్రసాద్‌లు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంబించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, మహిళలపై జరుగుతున్న హింస నిర్మూలనకు ప్రతి ఒక్కరూ ముందడుగు వేద్దామని పిలుపునిచ్చారు. ప్రస్తుతం నవంబర్ 25వ తేది నుండి డిసెంబర్ 10వ తేది వరకు 15 రోజుల పాటు మహిళలపై హిందస వ్యతిరేక పక్షోత్సవాలు జరుపుకోవడం ఒక శుభపరిణామంగా పేర్కొన్నారు. లింగ వ్యతాస సూచికలో 146 దేశాలకుగాను భారత దేశం 135వ స్థానంలో ఉందని, మహిళలపై జరిగే హింసకు ప్రధాన కారణం పురుషాధిక్యత, పితృస్వామ్య వ్యవస్థ అన్నారు. రాతియుగంలో స్త్రీ, పరుషులు ఇద్దరూ సమానంగా ఉన్నప్పటికీ, కుటుంబ వ్యవస్థ ఏర్పడే క్రమంలో పురుషాధిక్యత సమాజంలో మహిళలపై హింస ప్రారంభమైందన్నారు. ప్రతి ప్రభుత్వం కార్యలయంలో మహిళల కొరకు ఇంటర్నల్‌కంప్లైంట్ బాక్సు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఐసిడిఎస్ మిగతా 4 లో

## 175/175 వస్తే వెంటనే అసెంబ్లీని రద్దు చేసి ఎన్నికలకు రా జగన్‌మోహన్‌రెడ్డి

### - మాజీ ఎమ్మెల్యే ఉన్నం



ప్రజలతో మాట్లాడుతున్న మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి

**కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** వైకాపా పాలనలో ఇదేం ఖర్మమన బిసిలకు 3వ రోజు కళ్యాణదుర్గం మండలం బోయలపల్లి పంచాయితీలో మండల కన్వీనర్ గోళ్ల వెంకటేషులు ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టిడిపి రాష్ట్రఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఉన్నం హణుమంతరాయ చౌదరి, టిడిపి సీనియర్‌నాయకులు చౌళం మల్లికార్జున, రాష్ట్ర క ఆర్యనిర్వహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి పాల్గొని గ్రామంలో ఇంటింటికీ తిరిగి ప్రస్తుతం వైసీపీ పాలనలో పేద మధ్య తరగతి బడుగు బలహీన వర్గాల ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని నమోదు చేసుకున్నారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి మాట్లాడుతూ.. 2019లో ఒక్క ఛాన్స్ అని అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వంలో ఈ నాలుగు సంవత్సరాల్లో ప్రజలు అష్ట కష్టాలు పడి మధ్య తరగతి బడుగు బలహీన వర్గాలు ఈ రోజు తలకిందులు అయిపోయినటువంటి పరిస్థితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నెలకొందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శ్రీశైలం దేవస్థానం ట్రస్టు బోర్డు సమస్యలు ఆర్జీ శివశంకర్, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ పాపం పల్లి రామాంజినేయులు, రాష్ట్ర మాజీ కురుబ కార్పోరేషన్‌డైరెక్టర్ డికె రామాంజినేయులు, రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి లక్ష్మీనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు వైపి రమేష్, అనంతపురం పార్లమెంట్ తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి వాల్మీకి ప్రియాంక, పట్టణ అధ్యక్షులు శర్మాస్, మాజీ జడ్పిటిసి కొల్లాపూరప్ప, మాజీ మండల కన్వీనర్ దండ వెంకటేషులు, మాజీ సర్పంచు గోవిందరెడ్డి, మండల కన్వీనర్ శివన్న, పాపంపల్లి గడ్డం మాజీ పట్టణప్రధాన కార్యదర్శి ఒంటిమిద్ది తలారి సత్తి, పాల బండ్ల రామన్న, ఎస్.ఎర్రప్ప టి.తిమ్మారెడ్డి, ఎస్.రవి, వై.వెంకటేషులు, ఎన్.సురేష్‌బాబు, జి.బొజ్జన్న, వై.సురేష్, ఎస్.నరసింహులు, దాసంపల్లి ప్రకాష్, రామన్న, లింగారెడ్డి, హనుమంతరెడ్డి, మాజీ ఎంపిటిసి నారాయణపురం హనుమన్న, శామీర్, మాబు, పాపంపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు ఆంజినేయులు, పట్టణ వైస్ ప్రెసిడెంట్ కొనే సాయినాథ్, మంజునాథ్‌రెడ్డి, ఐదుకల్లు భాస్కర్, కొత్తూరు ఈరన్న, మోరేపల్లి రాము, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం



సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్

**బ్రహ్మసముద్రం డిశంబర్ 09 ప్రభాతవార్త, :** విభిన్న ప్రతిభావంతుల దినోత్సవంను మండలకేంద్రంలోని షాదీమహల్ పక్కనవున్న వికలాంగుల భవన నిర్మాణస్థలంలో మండల వ్యాప్తంగావున్న వికలాంగులు బాలాజి మండల సమైఖ్య అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేఘారక్తదాన శిభిరంను నిర్వహించి పలువురు రక్తదానం చేసి మరోప్రాణదాతగా నిలిచారు ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బాలకిషన్ మాట్లాడుతూ వికలాంగులు సకలాంగులకు సమానంగా నిలిచి అంగవైకల్యం వుందన్న మాటమరచి వికలాంగులంతా ఈ కార్యక్రమంను ఘనంగా నిర్వహించడం మండలానికే గరౌకారణమని అన్నారు మీకు ఏవసరమోచ్చినా సహాయపడటానికి అధికారులంతా ఎపుడుముందుంటామని అన్నారు. ఈ కారర్యక్రమంలో ఎంపిడీఓ వెంకట్‌నాయుడు, ఏపిఓ అప్పస్వామి, సీసి మల్లికార్జున పలువురు వికలాంగుల సమౌఖ్య లీడర్‌లు పాల్గోన్నారు.

## మండలానికి రహదారులు మంజూరు చేయండి జడ్‌పిటీసి ప్రభావతి



సమావేశంలో మాట్లాడుతున్న జడ్‌పిటీసి

**బ్రహ్మసముద్రం డిశంబర్ 09 ప్రభాతవార్త, :** మండలానికి రహదారులు మంజూరు చేయాలని జడ్‌పిటీసి ప్రభావతి అన్నారు. కళ్యాణదుర్గం వైసీపి కార్యాలయంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అధ్యక్షతన నియోజకవర్గస్థాయి ప్రజాప్రతినిధులు కార్యకర్తలతో సమీక్షా సమావేశంలో బ్రహ్మసముద్రం జడ్‌పిటీసి ప్రభావతి మంత్రిని మండల స్థాయిలో ఒక్కరోడ్డుకూడా సరిగా లేదని మండలానికి అధికారులు రావాలంటే ఇబ్బందులు పడుతున్నాని మండలంలో రోడ్లులేక ప్రజల వద్దకు వెళ్ళాలంటే ఇబ్బందులు పడుతున్నామని వివరించారు మండలానికి రోడ్లువేసేలా చూస్తానని మంత్రి అన్నారు.

## ఉపాధ్యాయులకు జీతాలను సకాలంలో చెల్లించాలి

### - ఏపిటిఎఫ్ నేతల డిమాండ్





నిరసన తెలిజేస్తున్న ఏపిటిఎఫ్ నేతలు

**శెట్టూరు, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** ఉపాధ్యాయులకు 10వ తేదీ వస్తున్న జీతాలను చెల్లించకపోవడం చాలా బాధాకరమని దీనిని ఏపిటిఎఫ్ శెట్టూరు మండల శాఖ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాము. ఇలాంటి పరిస్థితి ఉపాధ్యాయుల చరిత్రలో ఎప్పుడూ కూడా లేదు. ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు సకాలంలో డిఏలు, వారంలో సిపిఎస్ రద్దు, సకాలంలో జీతాలు ఇస్తామన్న నేటి పాలకవర్గం ఉపాధ్యాయులకు యాప్ల పేరుతో చిక్కిల పంపిణీ పేరుతో, కోడిగుడ్ల నాణ్యత పేరుతో ఫేషియల్ రికగ్నిషన్ యాప్‌ల పేరుతో అకారణంగా సస్పెండ్లను చేసి తీవ్ర ఇబ్బందులు కలగజేయడం బాధాకరమని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నేటికీ అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరాలు అవుతున్నా ఒక్క డిఏ కూడా విడుదలచేయలేదన్నారు. ప్రతిన ఎలా జీతాలను సక్రమంగా చెల్లించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేకుంటే నేటి పాలక వర్గానికి బుద్ది చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయని, నాడునేడు పనుల నుంచి తప్పించాలని, ఏపిటిఎఫ్ శెట్టూరు మండల శాఖ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇలాంటి పరిణామాలు ఇలానే కొనసాగితే ఉపాధ్యాయుల సమస్యలపట్ల రాజీలేని ఉద్యమాలు చేపడుతామని ఏపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్, జిల్లా ఉపాధ్యాయులు బొమ్మయ్య, మండల అధ్యక్షులు చిత్తయ్య, మండలప్రధాన కార్యదర్శి దాసరి మురళీ, మండల ఏపిటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## ఆశావర్కర్ల పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

**చిలమత్తూరు, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** మండలంలో ఖాళీ ఏర్పడిన ఆశావర్కర్ల పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలని చిలమత్తూరు మెడికల్ ఆఫీసర్ తెలిపారు. సత్యసాయి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అనుమతి మేరకు ఈ నియామక ప్రకటన విడుదల చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా చిలమత్తూరు 1, కొండికొండ 1, చాగలేరు 1, మరసలపల్లి 1 ఖాళీగా వున్నాయన్నారు. దరఖాస్తులను 10వతేదీ సాయంత్రం 5లోపు అందచేయాలన్నారు. దరఖాస్తుదారులు 10వ తరగతి ఉత్తీర్ణత, నివాస ధృవీకరణపత్రం, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు అందచేయాలన్నారు. వయసు 25 నుండి 45 సంవత్సరాల మధ్యన వుండాలన్నారు. ప్రభుత్వేతర స్వచ్ఛ oధ సంస్థల్లో పనిచేసి వుంటే ఆ ధృవీకరణపత్రం అందచేయాలన్నారు. వితంతువులు, నిరాశ్రయులు, భర్త నుండి విడాకులు తీసుకున్న వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని మెడికల్ ఆఫీసర్ తెలిపారు.

## విద్యార్థి దశ నుండే భవిష్యత్తుకు బాటలు



విద్యార్థినిల సౌకర్యాలపై ఆరా తీస్తున్న ఎంపిపి సలహాదారులు

**డి.హిరేహాళ్ డిసెంబరు 9 ప్రభాతవార్త :** విద్యార్థి దశ ఎంతో ప్రాముఖ్యమైనదని విద్యార్థులు ఈ సమయంలో క్రమశిక్షణ, నాణ్యమైన విద్యను అభ్యసించాలని డి.హిరేహాళ్ మండల ఎంపీపీ మల్లాపురం పవిత్ర సలహాదారులు వన్నూరు స్వామి పిలుపు నిచ్చారు. శుక్రవారం ఆయన డి.హిరేహాళ్ మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ కస్తూరిబా బాలికల పాఠశాలను సందర్శి:చి విద్యార్థినిలను కలుసుకుని సౌకర్యాల గురించి విచారించారు. ఉపాధ్యాయులు నాణ్యమైన విద్య బోదిస్తున్నారా, మెనో ప్రకారం భోజన సౌకర్యం, శ్నాక్స్ సక్రమంగా ఇస్తున్నారా, కాస్మోటిక్స్ సక్రమంగా ఇస్తున్నారా లేదా అన్న అంశాలను విద్యార్థినిలను అడిగి తెలుసుకున్నారు. మీ ప్రిన్సిపాల్ సౌకర్యాల కల్పనలో నిర్లక్ష్యంగా వ్యవహరించినా, విద్యాబోదన సక్రమంగా చేయకపోయినా తమకు వెంటనే సమాచారం అందిస్తే సక్రమంగా అందేలా చర్యలు తీసుకుంటామని ఆయన విద్యార్థినిలకు తెలిపారు. మీరు బాగా చదువుకుని ఉన్నత చదువులతో మీ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని ఆయన విద్యార్థినిలకు సూచించారు. విద్యార్థినలకు ప్రభుత్వం నుండి అందే అమ్మవడి, జగనన్న విద్యాదీవెన సక్రమంగా అందుతున్నాయ లేద అన్న విషయాలను ప్రిన్సిపాల్ ను విచారించి విద్యార్థినలకు నాణ్యమైన విద్యా బోదనకు చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్‌కు తెలిపారు. ఆయన వెంట యాదవ సంఘం అధ్యక్షులు గొల్ల సురేష్‌యాదవ్, వైకాపా నాయకుడు సింగాడి మంజునాథ ఉన్నారు.

## పౌష్టికాహారంతోనే గర్భిణుల ఆరోగ్యం



గరిభణిలకు సూచనలిస్తున్న వైద్యాధికారిణి నజీనీన్



అవగాహన సదస్సుకు హాజరైన గర్భిణిలు

**డి.హిరేహాళ్ డిసెంబరు 9 ప్రభాతవార్త :** నాణ్యమైన పౌష్టికాహారం తీసుకున్నప్పుడే గర్భిణులు కడుపులోని బిడ్డతో పాటు ఆరోగ్యంగా ఉంటారని డి.హిరేహాళ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి నజ్‌నీన్ సూచించారు. శుక్రమారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధాన మంత్రి మాతృత్వసురక్షభ్యాన్ పథకంద్వారా 56మంది గర్భిణిలకు అవగాహన కల్పించారు. గర్భిణిలు ముందుగా ఒత్తిడికి లోనుకాకుండ తీసుకోవాల్సిన జాగ్రత్తలు రోజువారి తీసుకోవాల్సిన పౌష్టికాహారం, ప్రసవ సమయంలో జాగ్రత్తలు, ప్రమాద సంకేత లక్షణాలు లాంటి అంశలపై వైద్యాధికారిణి అగాహన కల్పించారు. అనంతరం గర్భిణిలను పరీక్షించి తగిన వైద్య చికిత్సలు అందించి రక్త హీనత ఉన్న గర్భిణిలకు ఐరన్, క్యాల్షియం, మల్టివిటమిన్ మాత్రలు అందించి ఐరన్ సుక్రోజ్ ఇంజక్షన్ వేశారు. అంగన్‌వాడి కేంద్రాల్లో అందించే సౌష్టికాహారాన్ని గర్భిణిలు విధిగా తీసుకోవాలని ఆమె గర్భిణిలకు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏంపీహెచ్ఈఓ రాజశేఖర్‌రెడ్డి, సూపర్‌వైజర్ జ్ఞానేశ్వరి, ఎల్.టి.ప్రతాప్, ఎంఎల్‌హెచ్‌పి మల్లిక, స్టాఫ్‌నర్స్ అలవేలి, సిబ్బంది ఫకృద్దీన్, మెర్సి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన పద్ధతిలో క్రిమి సంహారక మందు పిచికారి



డ్రోన్ కెమెరాతో పిచికారి చేస్తున్న దృశ్యం

**బొమ్మనహాళ్, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** మండల కేంద్రానికి సమీపంలోగల ఉమా మహేశ్వరనాయుడు పొలంలో మిర్చి పంటకు నూతన పద్ధతిలో డ్రోన్ కెమెరాల సహాయంతో క్రిమి సంహారక మందు పిచికారి చేసినట్లు రాయదుర్గం సహాయ వ్యవసాయ సంచాలకులు లక్ష్మీనాయక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఒక రోజుకు 50 ఎకరాల వరి, మిరప, పత్తి, మొక్కజొన్నపంటలకు పిచికారిచేయవచ్చని తెలిపారు. ఒక ఎకరాకు పిచికారి చేయాలంటే 500 రూపాయల వంతున చెల్లించి క్రిమి సంహారక మందు ఎవరికి అవసరమైనది వారే తెచ్చుకోవాల్సి ఉంటుంది. నేడు ఆధునిక యుగంలో నూతన పద్ధతిలో రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని శాస్త్రవేత్తలు తెలిపినట్లు తెలిపారు. పెద్ద రైతులు, మధ్య తరగతి రైతులు సద్వినియోగం చేసుకోవచ్చని, దీనిని ఉపయోగించడం వల్ల క్రిమి సంహారక మందు సమయం, కూలీలు కలిసి వస్తాయని సూచనప్రాయంగా తెలిపారు. కార్యక్రమంలో వారితోపాటు వ్యవసాయ సిబ్బంది అవినాష్, వీరాంజినేయులు, మండల వాల్మీకి సంఘం గౌరవాధ్యక్షులు అరె సముద్రం లక్ష్మీనారాయణ, వెటర్నరీడాక్టర్‌వెంకటరెడ్డి, ఎంపిడిఓషకీలాబేగం, తహశీల్దారు శ్రీనివాసులు, వారితోపాటుఉంతకల్లు,బొమ్మనహాళ్ రైతులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపిలు పిహెచ్‌సి వైద్యాధికారికి వినతి



వినతిపత్రం అందచేస్తున్న ఆర్ఎంపిలు

**లేపాక్షి, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** మండలంలోని ఆర్ఎంపిలు తాము వైద్య నిబంధనల మేరకు ప్రజలకు వైద్యం అందిస్తున్నామని మండల పిహెచ్‌సి వైద్యాధికారి వెంకట చిరంజీవికి శుక్రవారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తాము గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు ప్రాథమిక చికిత్సలు చేస్తూ జీవనం సాగిస్తున్నామన్నారు. నిబంధనలకు వ్యతిరేకంగా తాము ఎక్కడ పనిచేయడంలేదని పేర్కొన్నారు. అతి తక్కువ ఫీజులతో గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యసౌకర్యాలను అందిస్తున్నామన్నారు. అయితే కొందరు ఇటీవల నకిలీ సర్టిఫికెట్లతో వైద్యం చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని ఆర్ఎంపిలు పేర్కొన్నారు. అవసరమైతే తాము అధికారిక ంగా పనిచేస్తున్నట్లు తమ దగ్గర వున్న సర్టిఫికెట్లను కూడా పరిశీలించాలన్నారు. కొందరు నకిలీ సర్టిఫికెట్లతో వైద్యం చేస్తున్న వారి నుండి ఆర్ఎంపిల వ్యవస్థకే చెడ్డపేరు వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వైద్యాధికారిని కోరారు. ఈ కార్యక్రమంలో లేపాక్షిమండల ఆర్ఎంపిల సంఘం అధ్యక్షులు గోవిందరాజు, శ్రీనివాసులు, వెంకటేశులు, జాఫర్‌వలి, పాపమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఆశావర్కర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

**లేపాక్షి, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** లేపాక్షి మండలంలో ఎస్‌సి కాలనీ, సోమిరెడ్డిపల్లి, ఒబుళాపురం గ్రామాల్లో ఖాళీగా వున్న ఆశావర్కర్ల పోస్టులకు అరు హ్లైన వారు దరఖాస్తులు చేసుకోవాలని లేపాక్షి వైద్యాధికారి వెంకటచిరంజీవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులను 10వతేదీ శనివారం సాయంత్రం 5గంటలలోపు అందచేయాలన్నారు. అభ్యర్థులు 10వ తరగతి ఉత్తీర్ణులై వుండాలన్నారు. నివాస ధృవీకరణపత్రం, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు అందచేయాలన్నారు. 25 నుండి 45 సంవత్సరాల మధ్యన వయసు వుండాలన్నారు. ప్రభుత్వేతర స్వచ్ఛ oధ సంస్థల్లో పనిచేసి వుంటే ఆ ధృవీకరణపత్రం అందచేయాలన్నారు. వితంతువులు, నిరాశ్రయులు, భర్త నుండి విడాకులు తీసుకున్న వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని వైద్యాధికారి తెలిపారు.

## జనం మెచ్చిన నాయకుడు జగన్

### - తుమ్మలకుంటలో ఎంఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్



కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్‌సి ఇక్బాల్

**చిలమత్తూరు, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** జనం మెచ్చిన నాయకుడు ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అని ఎంఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని తుమ్మలకుంట, వడ్డేచెన్నంపల్లి గ్రామాల్లో చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎంఎల్‌సి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి అధికారంలో వున్నప్పుడు దశాబ్దాలుగా టిడిపిలో ప్రజాప్రతినిధులుగా గెలిచి కూడా ఏమి అభివృద్ధి చేశారని ఆయన ప్రశ్నించారు. ప్రజల సంక్షేమం కోస o ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలను లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియచేశారు. ఈ కార్య క్రమంలో మండల జెడ్‌పిటిసి అనూష, ఎంపిడిఓ రామకుమార్, తహశీల్దార్ నాగరాజు, ఎస్ఐ శ్రీనివాసులు, సీనియర్ నాయకులు నాగరాజు యాదవ్, మాజీ మండల కన్వీనర్, ఎంపిటిసి జగన్‌మోహన్‌రెడ్డి, లక్ష్మీనారాయణయాదవ్, రాజారెడ్డి, మండల కన్వీనర్ ప్రభాకర్‌రెడ్డి, వైస్ ఎంపిపిలు బయప్ప, అంజలి, సర్పంచులు సంధ్య, జనార్ధన్‌రెడ్డి, మురళి, తిరుమలేష్, వీరన్న, రంగప్ప, బాబేనాయక్, ఎంపిటిసిలు రాఘవేందర్‌రెడ్డి, సుధాకర్, కొండప్ప, ఆదినారాయణ, ఇర్షాద్‌బేగం, కో ఆప్షన్ సభ్యులు కాశీంసాబ్, సింగిల్‌విండో అధ్యక్షులు జబి, స్టోర్ డీలర్లు ఉప్పర అశ్వత్థప్ప, దాదాపీర్, శీన, చిలమత్తూరు గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కనీసం సమాచారం ఇవ్వలేదు

### -వైసిపి ఎంపిటిసిలకు కనీస గౌరవం ఇవ్వరు -అంతా మీ ఇష్టమేనా -ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఎంపిటిసి భర్త -పోలీసుల పర్యవేక్షణలో గడపగడప



ఆసుపత్రికి తరలిస్తున్న దృశ్యం

**చిలమత్తూరు, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** మండలంలో అధికార పార్టీకి చెందిన ముగ్గురు ఎంపిటిసిలు తమకు సమాచారం ఇవ్వకుండా కనీస గౌరవంతో కూడిన ప్రాధాన్యత ఇవ్వలేదని రోడ్డుపై బైటాయించి నిరసన తెలిపారు. శుక్రవారం తుమ్మలకుంటలో గడపగడపకు మన ప్రభుత వ్ం కార్య క్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఎంఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్ కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు ఎంపిటిసి వారి భర్తలు అడ్డ తగిలారు. వెంటనే పోలీసుల సాయంతో ఎంఎల్‌సి కారును సజావుగా తుమ్మలకుంటకు వెళ్ల రోడ్డ వైపు మళ్లించారు. దీంతో ఆవేదన చెందిన ఎంపిటిసి నాగమణి భర్త ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన పోలీసులు ఆత్మహత్యాయత్నాన్ని భగ్నం చేశారు. అనంతరం నాగరాజును హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## ఖరీఫ్, రబి సీజన్‌లో వేసిన పంటలకు ఇకెవైసి తప్పని సరి

**బెలుగుప్ప, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** స్థానిక మండల వ్యవసాయ కార్యాలయంలో శుక్రవారంరోజు మండల వ్యవసాయ అధికారి పృథ్యుసాగర్, ఆగ్రో అడ్వైజర్ శ్రీనివాసులు, ఆధ్వర్యంలో ఖరీఫ్ సీజన్‌లో వేసిన పంటలకు పిఎం కిసాన్ మండలంలో రానివారు 3,352 మంది ఉన్నారని జనవరిలోపు పిఎం కిసాన్ అర్హులైన వారు జనవరిలోపు చేసుకోవాలని తెలిపారు. రబి సీజన్‌లో వేసిన పంటలకు ఈ క్రాప్ బుకింగ్ వచ్చే వారంలో చేసుకుంటామని ఆర్‌బికె కేంద్రాల్లో రైతులకు సంబంధించిన ఎరువులు అందుబాటులో ఉంటాయని ప్రతి ఒక్క రైతు ఆర్‌బికె కేంద్రాల్లోఎరువులు తీసుకోవచ్చని తెలిపారు. మండలంలోని రైతులందరూ ఇన్‌పుట్ సబ్సిడి రబి కాలంలో 2021-22 సంవత్సరానికి సంబంధించి 1050 మంది రైతులకు కూడా ఇన్‌పుట్ సబ్సిడి వేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి పెద్దన్న, రైతులు, ఆర్‌బికె సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ సచివాలయాలతో పరిపాలన వ్యవస్థ సులభతరం

### -గ్రామ పంచాయతీలు, మండల అభివృద్ధి ప్రణాళికపై శిక్షణా కార్యక్రమం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ

**గోరంట్ల, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** మండల, గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళిక 2023-24పై ఎంపిటిసిలు, సర్పంచులు, మండల స్థాయి అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బందికి పట్టణం లోని మండల పరిషత్ కార్యాలయం సమావేశ భవనంలో శుక్రవారం ఎంపిపి ప్రమీలమూర్తి అధ్యక్షతన శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. శిక్షణా తరగతులకు డిఎల్‌డిఒ శివారెడ్డి హాజరయ్యారు. అలాగే ఆయుష్మాన్ భారత్‌కి సంబంధించిన సర్వే, కని స్టెంట్ రిథమ్, వాలంటీర్ల టెస్టిమోనియల్, అమ్మఒడి, వైఎస్ఆర్ చేయూత, వైఎస్ఆర్ కాపునేస్తం, జగనన్న విద్యాదీవెన, వైఎస్ఆర్ వాహనమిత్ర పథకాలకు సంబంధించి డిజిటల్ అక్నాలజిమెంట్‌కు సంబంధించిన పెండింగ్ అంశాలపై డిఎల్‌డిఒ శివారెడ్డి అంశాల వారిగా రివ్యూ చేసి పెండింగ్ వున్న వాలంటీర్ల టెస్టిమోనిల్, ఆయుష్మాణ్ భారత్ సర్వే వెంటనే పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శులు, ఎఎన్ఎంలకు, సంక్షేమ మరియు విద్యా సహాయకులకు తెలియచేసి వాలంటీర్లతో సర్వే పూర్తి చేయాలని సూచించారు. అలాగే 13, 14తేదీల్లో కూడా శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వ్యవసాయ రంగంలో అభివృద్ధి పరిపాలన వ్యవస్థ సులభద్రం కావడానికి గ్రామ సచివాలయ సిబ్బంది ఉద్యోగులు విధులు బాగా నిర్వర్తించాలని పేదరికం లేని మెరుగైన జీవనం 10 కోసం ఆరోగ్యకరమైన గ్రామాల అభివృద్ధి సామాజిక న్యాయం సామాజిక భద్రత తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ సమావేశంలో ఎంపిడిఒ రఘునాథగుప్తా, వైస్ ఎంపిపి నాగభూషణంరెడ్డి, ఇఒఆర్‌డి మహేష్, మండల కో ఆప్షన్ అబ్దుల్‌జబ్బార్, పంచాయతీ కార్యదర్శులు, ఎఎన్ఎంలు, సంక్షేమ మరియు విద్యా సహాయకులు పాల్గొన్నారు.

## 10లక్షల ఎక్స్‌గ్రేషియో ఇవ్వాలి

**తాడిమర్రి, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** గ్రామంలో గురువారం తెల్లవారు జామున ఆత్మహత్య చేసుకున్న తగిలే భాస్కర్ కుటుంబానికి రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియో అందించి కుటుంబాన్ని ఆదుకోవాలని రైతు సంఘం నాయకులు జంగాలపల్లి పెద్దన్న కోరారు. శుక్రవారం ఆయన భాస్కర్ ఇంటి వద్దకు వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చి కుటుంబ పరిస్థితి, స్థితిగతులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. ఆర్థిక ఇబ్బందులతో భాస్కర్ మృతిచెందడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆత్మహత్య చేసుకున్న కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ధర్మవరం ఎమ్మెల్యే భాస్కర్ కుటుంబ పరిస్థితిని అర్థం చేసుకుని ముఖ్యమంత్రి ద్వారా రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియో వచ్చేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## రైతు సేవలో జగన్ ప్రభుత్వం

**తాడిమర్రి, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** ఆంధ్ర రాష్ట్రంలో రైతులను ఉన్నత స్థానంలో ఉంచడమే జగన్ ప్రభుత్వ లక్ష్యమని వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి అన్నారు. శుక్రవారం తాడిమర్రిలో జరిగిన రైతు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయ రంగం ముందంజలో ఉండటం వల్ల రైతు అన్ని రంగాల్లో ముందుంటాడని అగ్రి బోర్డు చైర్మన్ మద్దెల చెరువు పురుషోత్తమరెడ్డి అన్నారు. రైతులతో వ్యవసాయ అధికారులు మమేకమై వారి బాధలను తెలుసుకుని అధికారులు సూచనలు ఇవ్వాలన్నారు. ఏడిఏ కృష్ణయ్య మాట్లాడుతూ.. యూరియా బదులు నానో యూరియా వాడాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సెరికల్చర్ ఆఫీసర్ దామోదర్‌రెడ్డి ఉద్యానవన శాఖ అధికారులు అమరేశ్వరి, ఏఓ రమాదేవి, ఏఈఓ ఆదినారాయణ, రైతు భరసా సిబ్బంది, సర్పంచులు, విద్యుత్ అధికారి విజయశంకర్, ఎంఐఏఓ శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## గుజరాత్‌లో బిజెపి ఘన విజయం సాధించడం పట్ల హర్షం



సమావేశంలో ప్రసంగిస్తున్న బిజెపి నాయకులు

**అమరాపురం, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** దేశంలోని అన్ని రాష్ట్రంలో ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం ద్వారానే గుజరాత్ లో అసెంబ్లీ స్థానాల్లో బిజెపి భారీ స్థాయిలో విజయాన్ని అందుకున్ని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినట్లు బిజెపి నాయకులు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డా. చంద్రశేఖర్, మండల యువజన అధ్యక్షులు ఈరన్న, సీహెచ్ హనుమంతరాయ, జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ఆర్ హనుమంతరాయ తదితరులు పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా రాబోవు రాష్ట్రాల్లో జరుగు ఎన్నికల్లో కూడా ఇలాగే ఘన విజయ పునావృతం అవుతాయని.. 2024 లో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని వారు పేర్కొన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో కూడా బిజెపి బలోపేతం కావడం తథ్యమని వారు తెలిపారు. నరేంద్రమోదీ నాయకత్వంలో దేశంలో అనేక సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందుతున్నట్లు వారు తెలిపారు. గెలుపు సందర్భంగా స్వీట్లు పంచిపెట్టారు.

## 12 నుంచి మండల స్థాయి సైన్స్ ప్రదర్శన

**అమరాపురం, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో 12, 13 తేదీల్లో మండల స్థాయి సైన్స్ ప్రదర్శనను నిర్వహిస్తున్నట్లు మండల కన్వీనర్ ఇంచార్జ్ ఎంఈవో గోపాల్, ప్రధానోపాధ్యాయుడు నాగేంద్రకుమార్‌లుతెలిపారు. కావునా మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు ఉన్నత పాఠశాలలు ఈ కార్యక్రమాల్లో పాల్గొవచ్చునన్నారు. ఒకొక్క పాఠశాల నుంచి ఐదు ప్రాజెక్టుల చొప్పున మండల స్థాయిలో సైన్స్ ప్రదర్శనలో పాల్గొనవచ్చునని ఆయన తెలిపారు.

## గర్భవతులకు అన్నప్రసాదం వితరణ



అన్నప్రసాదం అందచేస్తున్న దృశ్యం

**చిలమత్తూరు, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిలో శుక్రవారం శ్రీభగవాన్ సత్యసాయిబాబా సేవాసమితి వారు నారాయణసేవలో భాగంగా దాదాపు 90 మంది గర్భవతులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీసత్యసాయి సేవాసమితి సభ్యులు ఎల్ఐసి నరసింహారెడ్డి, గిరీష్‌బాబు, సుజాతమ్మ, లక్ష్మీదేవి, రామలక్ష్మమ్మ, వైద్యాధికారులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భవతులకు వైద్య పరీక్షలు



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డా. జగదీష్

**రొద్దం, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం వైద్యాధికారి డాక్టర్ జగదీష్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది చేత గర్భవతులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా 72 మంది గర్భవతులకు వైద్య పరీక్ష నిర్వహించారు. ఇందులో ముగ్గురు గర్భవతులకు రక్తహీనత ఐర్ సూది మందు ఎక్కించడం జరిగింది. అలాగే 6 మందికి స్కానింగ్ కోసం రేఫర్ చేసి గర్భవతులు తీసుకోవాల్సిన ఆహారం ఆరోగ్య సూచనలు, సలహాలు తెలియజేశారు. వైద్య పరీక్షలకు వచ్చిన గర్భవతులకు శ్రీ సత్యసాయి సేవా సమితి రొద్దం భజన మండలి వారు భోజన ఏర్పాట్లు చేసి సేవా భావం చాటుకున్నారు.

## చిన్న మంతూరు గ్రామంలో ఇదేం ఖర్మ కార్యక్రమం



ఇదేమీ కర్మ పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

**రొద్దం, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** మండల పరిధిలోని చిన్న మంతూరు గ్రామంలో టిడిపి అధితనేత జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబునాయుడు, టిడిజి జాతీయ కార్యదర్శి నారాలోకేష్ ఆదేశాల మేరకు శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు బి.కె పార్థసారథి ఆదేశాల మేరకు శుక్రవారం ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని టిడిపి నాయకులు వెంకటేసులు, ఎర్రిస్వామి,నాయుడు, వి. నరేష్, పంచాయతీ కన్వీనర్ రవి, ధనుంజయ్ మల్లికార్జున టైలర్ వెంకటేసులు నారాయణప్ప, అనిల్, శ్రీనివాసులు, గోవిందు మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ కుమారుడు రమణ, రామాంజి, తిమ్మయ్య జి. ఓబులేసు, నరేంద్ర తదితరులు పాల్గొని ఊరంతా తిరుగుతూ సీయం జగన్‌మోహన్‌రెడ్డి పాలన ప్రభుత్వ వ్యతిరేఖ విధానాలను కర పత్రాల ద్వారా తెలియజేసి ప్రజలను చెతన్య వంతులను చేసారు.

## వాలీబాల్ పోటీలలో మెరిసిన మంగళకర విద్యార్థులు



రన్నరప్‌గా నిలిచిన మంగళకర వాలీబాట్ జట్టు

**పుట్టపర్తిటౌన్, డిసెంబర్ 09, ప్రభాతవార్త :** ఈ నెల 6,7వ తేదీలలో ఎస్‌కె యూనివర్శిటీ అంతర్ కళాశాల గ్రూఫ్ సి క్రీడా పోటీలలో మంగళకర డిగ్రీ కళాశాల విద్యార్థులు వాలీ బాల్ పోటీలలో ప్రతిభ కనబరచారు. ఈ పోటీలను ఉరవకొండ ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో నిర్వహించగా, ఇందులో 26 జట్లు పాల్గొన్నాయి. వారిలో మంగళకర విద్యార్థులు రన్నర్స్‌గా నిలిబడడం జరిగిందని, ఈ సందర్భంగా విద్యార్థులను కరస్పాండెంట్ సురేష్‌కుమార్, ఎఓ జయచంద్రారెడ్డి, ప్రిన్సిపాల్ రమేష్ బాబు, పిటి శ్రీనివాసులు, అధ్యాపక బృందం అభినందించారు.

## విద్యుత్ షాక్‌కు గురై వ్యక్తి మృతి

**కనగానపల్లి, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ముత్తువకుంట్ల గ్రామానికి చెందిన ఈడిగ హరి(28) విద్యుత్‌షాక్ గురై శుక్రవారం మృతిచెందాడు. స్థానికులు పోలీసులు అందించిన సమాచారం మేరకు మృతుడు ఈడిగ హరి పెనుకొండ కియా కంపెనీలో ఉద్యోగిగా పని చేస్తున్నాడు. ఉదయం 6 గంటల సమయంలో స్నానం చేసేందుకు బాత్రూంలోకి వెళ్లి లైట్ కోసం స్విచ్ ఆన్ చేయగా హై ఓల్టేజ్ విద్యుత్ సరఫరా కావడంతో షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. మృతునికి భార్య ఈడిగ లక్ష్మీదేవితోపాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుని భార్య, మృతిచెందిన భర్త దేశంపై పడి తమకు దిక్కెవరి మమ్మల్ని అనాథలను వేసి వెళ్లిపోయావా మమ్మల్ని ఎవరు ఆదుకుంటారంటూ బోరున విలపించింది. ఈ సంఘటన అక్కడున్న వారి హృదయాలను కలిచివేసింది. గ్రామస్తులు మాట్లాడుతూ.. పేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# జన్మలో చంద్రబాబుని బిసిలు నమ్మరు
## - పెద్ద పీట వేసింది జగనన్న : ఎమ్మెల్యే శంకర్ నారాయణ

పెనుకొండ, డిసెంబర్ 9 ప్రభాతవార్త

చంద్రబాబును బిసిలు జన్మలోనమ్మరని, బిసిలకు మొదటి నుంచి పెద్దపీట వేసింది,రాజకీయాల్లో అవకాశాలిచ్చింది ఒక్క జగనన్న మాత్రమేననిఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్ నారాయణ అన్నారు. శుక్రవారం పెనుకొండ నగర పంచాయితీ పరిధిలోని కొండాపురం, మంగాపురం గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే కౌన్సిలర్ భాస్కర్ నాయక్‌తో కలిసి గడపగడపకు తిరిగి ప్రభుత్వం నుంచి లబ్ది పొందిన సంక్షేమ పథకాలను వివరిస్తూ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబునాయుడు ఇన్నేళ్లు బీసీలను ఓటు బ్యా ంకు రాజకీయాలుగా వాడుకున్నాడని విమర్శించారు. ఇక జన్మలో చంద్రబా బుని బిసిలు నమ్మరన్నారు. ఇప్పుడు ఏపికి రాష్ట్ర అధ్యక్షులుగా అచ్చెన్నా యుడుని పెట్టి కథ నడిపి స్తున్నారని, ఇలాగే ఐదేళ్ల బిసిలతో ఊడిగం చేయించుకుని, తర్వాత తను పీఠం ఎక్కుతాడని ఇదే అతని రాజనీతి అని విమర్శించారు.



వృద్దురాలికి సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే

ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీరాములు, నగర పంచాయితీ చైర్మన్ ఉమర్ ఫరూక్, వైస్ చైర్మన్ అనిల్ కుమార్, మండల పార్టీ కన్వీ నర్ నాగలూరు బాబు, పట్టణ కన్వీనర్ వాల్మీకి నరసిం హులు, కోఆప్షన్‌నెంబర్ వెంకట్రామిరెడ్డి, సీనియర్ నాయకులు జయశంకర్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, సింగిల్ విండో ప్రెసిడెంట్ కృష్ణారెడ్డి, మారుతి బోయబాబు, శ్రీరాములు, రఘునాథరెడ్డి, సద్దాం తయుబ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసమే గడపగడపకు కార్యక్రమం
## -న్యామద్దెల గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన

చెన్నేకొత్తపల్లి, డిసెంబర్ 9 ప్రభాతవార్త

.ప్రజా సమస్యల పరిష్కారం కోసం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్ర మం నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న వివిధ రకాల సంక్షేమ పథకాల ద్వారా లబ్ది పొందిన, పొందుతున్న ప్రజలను ప్రభుత్వం ద్వారా జరుగుతున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలోరాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ప్రజల వద్దకు వెళ్లి ప్రజల సమస్యలు వింటూ వాటిని పరిష్కరి స్తున్నారు. శ్రీ సత్యసాయి జిల్లా రాప్తాడు నియోజక వర్గంలోని చెన్నేకొత్తపల్లి మండలంలోని న్యామద్దెల గ్రామంలోని రెండవ ఎంపిటిసి, పరిధిలోని శుక్ర వారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్ర మం జరిగింది. ఈ కార్యక్ర మంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఎమ్మెల్యే గ్రామంలోని ప్రతి ఇం టికి వెళ్లి 3 సంవత్సరాల కాలంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షమ పథకాల ద్వారా ఏప కుటుంబ సభ్యులు ఎంత వరకు లబ్ది పొందారు అన్న విషయాలను ఆయా కుటుంబ సభ్యుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఎంపిపి మజ్జిగ అంజలి, జడ్పిటిసి తహశీల్దారు, ఎంపిడిఓ, ఎస్ఐ శ్రీధర్, సర్పంచు లక్ష్మి దేవి, ఎంపిటిసి కేశన్న, నాయకులు, రామ కృష్ణారెడ్డి, హరినాథరెడ్డి, అంజి, మండల నరసింహులు, కృష్ణమూర్తి, నారాయణస్వామి, సచివాలయ సిబ్బంది వైద్య సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలోప్రజలకు పథకాలను గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే

# టౌన్ బ్యాంకుకు ఎన్నికల నిర్వహణపై నీలినీడలు..?!
## - ఈ ఏడాది జూన్ 23తో ముగిసిన పాలకవర్గ పదవీ కాలం - బ్యాంకుకు పర్సన్ ఇంచార్జ్‌గా కొనసాగుతున్న గుత్తి ఎస్‌డీఎల్‌ఓ - కొనసాగుతున్న విశాఖపట్నం టౌన్ బ్యాంకులో విలీన ప్రక్రియ

ఉరవకొండ, డిసెంబర్ 9 ప్రభాతవార్త

ఉరవకొండ కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకు ఎన్నికల నిర్వహణపై నీలి నీడలు కమ్ముకున్నాయి. బ్యాంకు పాలకవర్గం పదవీ కాలం ఈ ఏడాది జూన్ 23తో ముగియగా నాటి నుండి గుత్తి ఎన్‌డీఎల్‌ఓ పర్సన్ ఇంచార్జ్‌గా కొనసాగు తున్నారు. బ్యాంకును విశాఖపట్టణం కో ఆపరేటివ్ బ్యాంకులో విలీన ప్రక్రి య కొనసాగుతుండగా బ్యాంకుకు నూతన పాలకవర్గం ఎన్నికలు జరుగు తాయా లేదా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. గత నెల రోజుల క్రితం స్థానిక బ్యాంకు అధికారులు ఎన్నికల నిర్వహణ గూర్చి జిల్లా కో ఆపరేటివ్ అధికారులకు ప్రతిపాదనలు పంపినట్లు సమాచారం. వివరాల్లోకి వెళితే... ఉరవకొండ పట్టణంలో కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకు 1935లో ఏర్పాటు కాగా 2007 రిజర్వు బ్యాంకు గుర్తింపు, లైసెన్సు లభించగా డిపాజిట్లు దాదాపు 14 కోట్ల వరకు చేరగా వాణిజ్య బ్యాంకులతో సమానంగా ప్రజల మన్ననలు పొందింది. బ్యాంకు పరిధిలో 4,700 వరకు రిజిస్టర్డ్ ఓటర్ల సంఖ్య ఉన్నట్లు సమాచారం. బ్యాంకుకు గత 2017 జూన్ 18న ఎన్నిక జరుగగా నాడు బ్యాంకు అధ్యక్షుడిగా చందా వెంటకస్వామి ఎన్నిక య్యారు. ఆ తరువాత ఆయన అనారోగ్యంతో మరణించగా పాలకవర్గ పదవీ కాలం ముగిసే వరకు సీనియర్ డైరెక్టర్ గట్టు ఎర్రిస్వామి అధ్యక్షుడిగా ఎన్నికై బాధ్యతలు నిర్వహించారు. అయితే ఎంతో ఘనమైన చరిత్ర కల్గిన బ్యాంకు లావాదేవీలపై అనేక విమర్శలు, ఆరోపణలు వెల్లువెత్తాయి. పాలకవర్గానికి చెందిన కొందరి స్వార్థ ప్రయోజనాల కోసం బ్యాంకును వినియోగించుకొని లబ్ది పొందారన్న ఆరోపణలు బలంగానే వినిపించగా పలుమార్లు జరిగిన విచారణల్లో అవి వాస్తవమని వెల్లడయ్యాయి. ఈక్రమంలోనే బ్యాంకు మనుగడ ప్రశ్నార్థకంగా మారడంతో బ్యాంకును మరొక బ్యాంకులో విలీనం చేయాలని రాష్ట్ర కో ఆపరేటివ్ అధికారులు నిర్ణయించారు. బ్యాంకును విశాఖపట్టణం టౌన్ బ్యాంకులో విలీనం చేయడానికి ప్రక్రియ మో దలవ్వగా గత కొన్ని నెలలుగా కొనసాగుతోంది. ఈ ప్రక్రియ పూర్తి కావడానికి మరో 6 నెలల గడువు పట్టే అవకాశాలు ఉండటంతో ఆలోపు పాలకవర్గ ఎన్నికలు నిర్వహించే అవకాశాలే లేవని స్పష్టమౌతోంది. బ్యాంకు విలీనం పూర్తి అయితే బ్యాంకుకు ఎన్నికలు జరుగవని కో ఆపరేటివ్ అధికారులే పర్సన్ ఇంచార్జులతో బ్యాంకు కార్యకలాపాలు, లావాదేవీలు పర్యవేక్షిస్తారని తెలుస్తోంది.



కో ఆపరేటివ్ టౌన్ బ్యాంక్

# మెగా జాబ్ మేళా నిరుద్యోగులకు ఓ వరం : ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం, డిసెంబర్ 9 ప్రభాతవార్త

మెగా జాబ్ మేళాలు నిరుద్యోగులకు వరం అని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం పట్టణంలోని జూనియర్ బాలికల కళాశాలలో జాబ్ మేళా కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. జాబ్ మేళాకు వచ్చిన అభ్యర్థుల్ని పలకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ది సంస్థ, ఎంప్లాయిమెంట్ ఎక్చేంజ్, సిడాప్ వారి ఆధ్వర్యంలో ఈ మెగా జాబ్ మేళా నిర్వహించామని తెలిపారు. ఈ జాబ్ మేళాకు 16 కంపెనీల ప్రతినిధులు హాజరు కావడం జరిగందని, 668 మంది నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొనగా, 245 మంది ఉద్యోగాలకు ఎంపిక కావడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇలాంటి జాబ్ మేళాలు ప్రతి నియోజకవర్గంలో నిర్వహజంచడం జరుగుతుందని తెలిపారు. ప్రతి కంపెనీలో 75 శాతం స్థాని క యువతకు ఉద్యోగాలు కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ నరసయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ భాగ్యలక్ష్మి, తహశీల్దారు యోగే శ్వరి దేవి, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ కళ్యాణి, నైపుణ్యాబి వృద్ది సంస్థ అధికారి అబ్దుల్ ఖయ్యూం, షిడాప్, జెడిఎం సూర్యనారాయణ, కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ఉదయ్ కుమార్, మునిస్వామినాయుడు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

# ప్రభాకర్ చౌదరి ఆధ్వర్యంలో ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం

అనంతపురం అర్బన్, డిసెంబర్ 9 ప్రభాతవార్త

అనంతపురం ఒకటవ డివిజన్ ఎర్రనెల కొట్టాల నగర్ తదితర ప్రాంతాలలో అనంతపురం ఇన్‌చార్జ్ ప్రభాకర్‌చౌదరి ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు పాదయాత్ర ద్వారా ఇంటింటికీ తిరుగుతూ ఈ జగన్‌మోహన్‌రెడ్డి దుర్మార్గపు పాలనలో పేద ప్రజలు పడుతున్నటువంటి కష్టాలు, బాధలుఎదుర్కొంటున్న దౌర్జన్యాలు, ఆకృత్యాలను గురించి స్వయంగా ప్రజలతో మమేకమై తెలుసుకొంటూ ఒక్క ఛాన్స్ అని మోసపోయి ఓటేసినందుకు తమ జీవితాలు అంధకారంలోకి నెట్టేశాడని ఇదేం ఖర్మ మాకు ఈ జగన్‌రెడ్డి ప్రభుత్వంలో అంటూ ప్రజలు ప్రభాకర్ చౌదరితో వాపోయారు. ముఖ ్యంగా మైనార్టీలు ఎక్కువగా ఉండే ఈ ప్రాంతంలో చాలా మంది మాకు చంద్రబాబు అప్పట్లో దుల్హాన్ పథకం కింద డబ్బులు ఇచ్చేవాడు. మరి ఇప్పుడు ఆ పథకం లేదు అంటూ ఆవేదన వెల్లగక్కారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రి పీఠం మీద కూర్చో బెట్టినప్పుడే మన రాష్ట్రానికి అభివృద్ధైనా సంక్షేమమైన మనకు జరిగేది అని ప్రజలకు ప్రభాకర్ చౌదరి వివరించారు. ఈ కార్యక్రమంలోనగర అధ్యక్షులు మారుతి కుమార్‌గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్‌సాకే గంపన్న, రాష్ట్ర కార్యదర్శులు ఆదినారాయణ, దేవళ్ల మురళీ,జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, జి ల్లా ఉపాధ్యక్షులు డిష్ నాగ రాజు, నగర మహిళా అధ్య క్ష రాలు విజయ శ్రీరెడ్డి, రాష్ట్ర నాయకులు కూచి హరి, గుర్రం నాగభూ షణ, చంటి తేజశ్విని, హసీన, శివబాల, జిల్లా తెలుగు యువత ప్ర ధాన కార్యదర్శి సుధాకర్ యా దవ్, మాజీ కార్పోరేటర్లు దాసరి శ్రీధర్, సరళ చంద్రమౌళి, రాష్ట్ర నాయకులు బంగినాగ, లక్ష్మీప్రసాద్ దలవాయి వెంకట నారాయణ, కాకర్ల ఆదినా రాయణ, టేలరు అజీజ్, శీనప్ప, ఖదర్ నారాయణ, బొమ్మినేని శివ, మనోహర్ వెంకటేష్, యన్‌బికె నారాయణస్వామి, రజాక్, బుజ్జి, నాగరాజు నాయుడు, బిటెక్ దాదు, శ్రీనివాస్‌చౌదరి, బోయ రాము తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తున్న ప్రభాకర్‌చౌదరి

# ప్రతి ఇల్లు త్వరగా గ్రౌండింగ్ కావాలి - జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

ధర్మవరం, డిసెంబర్ 9 ప్రభాతవార్త

.డిసెంబర్ నెలాఖరు నాటికి ప్రతి ఒక్క ఇల్లు గ్రౌండింగ్ కావాలని జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ ఆదేశించారు. శుక్రవారం ధర్మవరం మండలంలోని పోతులనాగేపల్లి గ్రామం వద్దనున్న జగనన్న హౌసింగ్ లే ఔట్‌ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పోతులనాగేపల్లి జగనన్నహౌసింగ్ లే ఔట్‌లో 2,038 ఇల్లు మంజూరుకాగా, 99 నాన్ స్టార్టెడ్‌లో, 273 బిలో బేస్మెంట్ స్థాయిలో, 1,348 బేస్మెంట్ స్థాయిలో, 118 ఆర్ఎల్ స్థాయిలో, 136 ఆర్సి స్థాయిలో ఉన్నాయని, మరో 64 పూర్తయ్యాయన్నారు. అలాగే అక్కడే ఉన్న అర్బన్‌కు చెందిన మరో లే ఔట్‌లో 2,118 ఇల్లు మంజూరు కాగా, 685 నాన్ స్టార్టెడ్‌లో, 947 బిలో బేస్మెట్ స్థాయిలో, 459 బేస్మెంట్ స్థాయిలో, 15 ఆర్ఎల్ స్థాయిలో, 9 ఆర్సి స్థాయిలో ఉఆన్నయని, మరోమూడు పూర్తయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హౌసింగ్ పిడి రాజశేఖర్, డిఈ మునీశ్వర్ నాయుడు, ఏఈ బాలాజీ, మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, ఇన్‌చార్జ్ తహశీల్దారు యోగేశ్వరిదేవి, హౌసింగ్ వర్క్ ఇన్స్‌పెక్టర్ మారుతి, హౌసింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



సచివాలయసిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్



ఇంటిని పరిశీలించి అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

# రైతు సమాచార కేంద్రంను ప్రారంభింజిన జెసి

అనంతపురం, డిసెంబర్ 9 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం రైతు బజార్‌లో ఉన్న ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ నీటి సాగు పథక సంచాలకులు కార్యాలయంలో డ్రిప్,స్ప్రింక్లర్స్ రైతులు అవగాహన కోసం రైతు సమాచారం కేంద్రంను జిల్లా సంయుక్త కలెక్టర్ కేతన్‌గార్గ్ ప్రారంభించారు. ఈ రైతు సమా చారం కేంద్రంలో ప్రతిరైతులకు డ్రిప్, స్ప్రింక్లర్స్ సంబంధించిన ప్రభుత్వం చే గుర్తింపు పొందిన అన్ని కంపెనీల విడి భాగాలు ఏర్పాటు చేయడం జరిగింది. టెలిస్కోపిక్ విధానంలో హెడ్‌కంట్రోల్ యూనిట్‌లోస్క్రీన్ ఫిల్టర్, ప్రెషర్‌గౌజ్, వెంచూరి, ఎయిర్ రిలీజ్ వాల్వ్, వంటి భాగాలు బిగించు విధానం డిస్‌ప్లే చేయడం జరిగింది. ఈ రైతు సమా చార కేంద్రం రైతులకు, రైతు భరోసా కేంద్రం అధికారులకు డ్రిప్, స్ప్రింక్లర్స్ వాడకంలో పూర్తి సమాచారం అందించగలదు అని జిల్లాలో ఉన్న ప్రతి రైతు దీనిని వినియోగించుకోవాలని జిల్లా మైక్రో ఇరిగేషన్ అధికారి ఫిరోజ్ ఖాన్ తెలిపారు. ఇలాంటి రైతు సమాచారం కేంద్ర ంని రాష్ట్రంలో ప్రథమంగా మన జిల్లాలో ఏర్పాటు చేయగలిగామని జిల్లా ఉద్యాన అధికారి రగునాథరెడ్డి అన్నారు. అగ్రికల్చర్ అడ్వైజర్ బోర్డు సభ్యులు పెద్దిరెడ్డి, రైతులు తరుపున జైన్‌కంపెనీ మెటీరియల్ ఎక్కువగా ఇవ్వాలని జెసి దృష్టికి తీసుకెళ్లారు. దీనికి జెసి వీలైనంత త్వరగా పెండిం గ్‌మెటీరియల్ అందించాలని జైన్ కంపెనీ ప్రతినిధి అవినాష్‌కి ఆదేశాలు ఇచ్చారు. అలాగే ముందుముందు కలెక్టర్ ఇచ్చే రైతు సాంక్షన్స్‌ను ఇచ్చే దృష్టిలో పెట్టుకొని అలాగే అరటి మొక్కలు డిమాండ్ దృష్టిలో పెట్టుకుని జైన్‌తో సహా అన్ని కంపెనీలు త్వరగా మెటీరియల్ అందించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మైక్రో ఇరిగేషన్ సూపరింటెండెంట్ ప్రసాద్, ఉద్యాన అధికారులు రత్నకుమార్, చందన, రైతులు,కంపెనీ ప్రతినిధులు, రైతు భరసా కేంద్రం అధికారులు పాల్గొన్నారు.



రైతు సమాచార కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జెసి కేతన్‌గార్గ్



కలెక్టర్‌కు కేంద్రంలో లభించే సమాచారం గురించి వివరిస్తున్న దృశ్యం

# వైసిపి ప్రభుత్వంలో ప్రతి లబ్దిదారుడు సంతోషగా ఉండాలి
## - గడప గపడకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే

గాండ్లపెంట, డిసెంబర్ 9, ప్రభాతవార్త:

గడప గపడకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని వేపారళ్ళ గ్రామ పంఛాయతీలోని చిన్నక్కగారిపల్లి గ్రామం నందు కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి శుక్రవారం గడప గపడకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. మొదటగా ఎమ్మెల్యేకు గ్రామప్రజలు పూలమాలలతో, మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే సిద్దారెడ్డి గ్రామంలోని ప్రతి గడపను సందర్శించి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసు కున్నారు. గ్రామంలో గల సమస్యలను తెలుసుకొని అక్కడే గల ప్రభుత్వ అధికారులతో మాట్లాడి పరిష్కరించదగ్గ సమస్యలను పరిష్కరించారు. సత్వరమే పరిష్కారం కాని సమస్యలను పైఅధికారులతో మాట్లాడి త్వరతగతిన పరిష్కరించే విధంగా ఆదేశించారు. ఈ క్రమంలో ఎమ్మె ల్యేకు వచ్చిన కొన్ని సమస్యలతో పొజిషన్ సర్టిఫికెట్స్ ఇప్పించాలని ఎమ్మెల్యేను కోరగా సంబంధిత విఆర్‌ఓతో మాట్లాడి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పొజిషన్ సర్టిఫికెట్స్ ఇవ్వాలని ఆదేశించారు. సిమెంట్ రోడ్డు వేయించాలని ఎమ్మెల్యే ను కోరగా సంబంధిత ఇంజనీరింగ్ అసిస్టెంట్‌తో మాట్లాడి ఎస్టిమేట్ సిద్దం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమ ంను వేపరాల గ్రామ సచివాలయ పరిధిలో నిర్వహించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి తన సుధీర్ఘ పాదయాత్రలో ప్రజల కష్టాలు తెలుసుకొని వాటినే మెనుఫెస్టోలో పొందుపరిచి అధికారం లోకి వచ్చి న వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీల ను తూచా తప్పకుండా అమలు పరిచారన్నారు. ప్రజలు ఆర్థికంగా స్వాబలంబన సాధించాలన్న లక్ష్యంతో 33 సంక్షేమ పథకాలు తీసుకొచ్చి గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థల ద్వారా వాలంటీర్‌ల ద్వారా నిజ మైన లబ్దిదారునికి చేరవేయడం జరుగుతుందన్నారు. కులం,మతం, వర్గం, పార్టీలకు అతీతంగా జగన్‌మోహన్‌రెడ్డి పాలన కొనసాగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తాతం జగన్‌మోహన్, మండల కన్వీనర్ చంద్రశేఖర్, మాజీ జెడ్పిటిసి భాస్కర్‌రెడ్డి, జెడ్పి కోఆప్షన్ ఫయాజ్‌అలీ, సర్పంచ్ రమణానాయక్, ఎంపిటిసి సోమశేఖర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ఆర్‌బికె చైర్మెన్ శంకర్‌నాయుడు, సర ్పంచ్‌లు రవీంద్ర నాయక్, సుధాకర్, నాగభూషణ్‌రెడ్డి, గజ్జల సిద్ధార్థరెడ్డి, ఉత్తన్న, చలపతి, యూనస్, ఎంపిటిసి మహమ్మద్ ఇక్బాల్, పోలింగ్ బూత్ మేనేజర్ గజ్జల రవీంద్రారెడ్డి, బిసి సెల్ నరసింహా గౌడ్, మాజీ కోఆప్షన్ సికిందర్, కృష్ణారెడ్డి, గజ్జల లోకేశ్వర్‌రెడ్డి, ఫక్రుద్దీన్, రామాం జులురెడ్డి, మైనుద్దీన్, రాందాస్‌నాయక్, నరసింహారెడ్డి, రఘునాథ్‌రెడ్డి, భాస్కర్ నాయక్, గోపాల్‌నాయక్, మండల అధికారులు, సోషల్‌మీడియా సోదరులు, సచి వలయ సిబ్బంది, వాలంటీర్‌లు వైసిపి నాయకులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న వైసిపి నాయకులు

# విమానాశ్రయం వినియోగంలోకి తెచ్చేందుకు ప్రతిపాదనలు
## - భద్రత నిర్వహణ సమీక్షలో కలెక్టర్,ఎఎస్‌పి

శ్రీసత్యసాయి జిల్లా, డిసెంబర్ 09, ప్రభాతవార్త ప్రతినిధి:

జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలోని శ్రీసత్యసాయి విమానాశ్రయంను ప్రజల సౌకర్యార్థం వినియోగం లోకి తెచ్చేందుకు ప్రతిపాదనలు పంపనున్నట్లు జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ తెలియజేశారు. శుక్రవారం శ్రీసత్యసాయి విమానాశ్రయంను జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ విమానాశ్రయ భద్రత కమిటీ చైర్మన్ హోదాలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో అడిషనల్ ఎఎస్‌పి రామకృష్ణప్ర సాద్, ఏయిర్ పోర్టు అడ్మిన్ లక్ష్మీనారాయణ, ఏయిర్‌పోర్టు డైరెక్టర్ సాయిప్ర సాద్, ఇన్‌చార్జ్ డిఆర్‌ఓ భాగ్యరేఖ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, చుట్టు ప్రక్కల ప్రాంతాల ప్రజలకు ఎంతో ఉపయోగపడేలా త్వరలోనే ఈ విమానాశ్రయంను కమర్షియల్‌గా తీర్చిది ద్దడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపనున్నట్లు తెలిపారు. సత్యసాయి విమానాశ్రయంలో భద్రతా పరమైన సమస్యలు తలెత్తి నప్పుడు ఏఏ శాఖలు ఎలాంటి చర్యలు తీసుకో వాలన్న అవగాహన కలిగిఉండాలని, అది కేవలం ప్రభుత్వ అధికారులు, విమానాశ్రయ నిర్వాహకుల మధ్య సమా చార బదిలీ ద్వారానే సాధ్య మౌతుందన్నారు. సంబం ధి త శాఖలు సమన్వ యంతో పని చేసి ఏయిర్ పోర్టు నందు భద్రతా ప్రమాణాలు పెంచుదామని పిలుపునిచ్చారు. అనంతరం విమానాలను "యాంటి హైజాక్ మాక్ ఎక్స్ ర్సైజ్"ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏయిర్‌పోర్టు అధికారులు విమానా శ్రయంపై ఇచ్చిన పవర్ ప్రజెంటేషన్‌ను అధికారులు తిలకించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డిఎస్‌పి ఉమామహేశ్వర్‌రెడ్డి, జిల్లా అగ్ని మాపక అధికారి, విమానాశ్రయ సిబ్బంది, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



విమానశ్రయంలో అధికారులతో కలసి పర్యటిస్తున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

## మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్, ఎస్పీలు

అనంతపురం, డిసెంబర్ 9 ప్రభాతవార్త బ్యూ రో

స్థానిక ఆర్అండ్‌బి వసతి గృహంలో జిల్లా ఇన్‌చార్జ్, రాష్ట్ర విద్యుత్ సైన్స్ అండ్ టెక్నాలజీ, అటవీ -పర్యావరణ, భూగర్భగనులశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామంచద్రారెడ్డిని జిల్లా కలెక్టర్‌నాగలక్ష్మి, జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగి నెల్లిలు మర్యాద పూర్వకంగా కలిసి, పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలి యజేశారు.



మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న కలెక్టర్



మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి పుష్ప గుచ్చాలు అందజేస్తున్న ఎస్పీ పక్కీరప్ప

## మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసిన ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

అనంతపురం, డిసెంబర్ 9 ప్రభాతవార్త బ్యూరో

జిల్లా పర్యటనకు వచ్చిన జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని శుక్రవారం ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిమర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రినిఎమ్మెల్యే వివిధ అంశాలపై చర్చిం చినట్లు తెలిపారు.



మంత్రితో మాట్లాడు తున్న రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి పకాష్‌రెడ్డి

## పిల్లలకు సమాజంలో విలువలతో కూడిన సందేశం ఇవ్వాలి

( మొదటి పేజీ తరవాయి ) సిబ్బందికి సమాజంలో పిల్లలకు ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దవలసిన బాధ్యత ఉందన్నారు. శ్రీసత్య సాయిజిల్లాలో 19 లక్షల జనాభా ఉండగా, ప్రతి నెల 12 మంది పిల్లలు, 5 మంది తల్లులు చనిపోతు న్నట్లు గణాంకాలు చెబుతున్నాయన్నారు. బాలింతలకు, గర్భ వతులకు మంచి పౌష్టికాహారం అందించే కార్యక్ర మాలు చేపట్టాలన్నారు. తాను 1988లో కేవలం రూ .1600ల ఖర్చుతో రిజిష్టర్ వివాహం చేసు కోడం జరిగిందని, అలాగే తన కూతురికి 20 17వ సంవత్సరంలో రూ. 2,340ల ఖర్చుతో, అలాగే 2018వ సంవత్సరంలో తన కుమారుడికి రూ.36, 000లతోనే వివాహాలు జరిపించడం జరిగిందన్నారు. అనంతరం ఎఎస్‌పి రామకృష్ణప్రసాద్ మాటాడుతూ, స్త్రీలపై జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా ప్రభుత్వం తీసుకు వచ్చిన చట్టాలు, హింసకు పాల్పడేవారిపై నమో దు అవుతున్న సెక్షన్‌లు, విధిస్తున్న శిక్షలు తదితర వాటిని తెలియ జేశారు. నేటికి కూడా చాలా మంది స్త్రీలు గృహ హింస చట్టంపై సరైన అవగాహన పెంచు కోవాల్సి న అవసరం ఉందని, తద్వారా ఈ చట్టాల సహాయంతో భౌతిక హింసలు, భౌతిక దాడుల నుండి రక్షణ పొందవచ్చన్నారు. హింస నుండి విముక్తి పొందడానికి పోలీసుల సహాయ సహకారాలు ఎల్ల ప్పుడు ఉంటా యని, ఇలాంటి హింసకు బాధితులైన వారు నిర్భయంగా పో లీసులను ఆశ్రయించవచ్చన్నారు. తద్వారా వారికి రక్షణ కల్పించడం జరుగుతుందని, దాడికి పాల్పడే వారిపై చట్టపరంగా శిక్ష విధించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి, ఎంపిడిఓ, జిల్లాలోని శుశు అభివృద్ధి పథక అధికారులు, వైద్యఆరోగ్య శాఖ సిబ్బంది తదిరతులు పాల్గొన్నారు.



స్త్రీలపై హింస వ్యతిరేక పక్షోత్సవాలలో పాల్గొన్న మహిళలు

# ఉరవకొండ వైసీపీలో వర్గపోరు సమసిపోయేదెప్పుడో..!

( మొదటి పేజీ తరవాయి ) మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి వర్గీయుల మధ్య విభేదాలు బలంగా ఉండగా ప్రభుత్వం, పార్టీ పిలుపు మేరకు అనేక సందర్భాల్లో ఎవరికివారు వేరు వేరుగా, పోటా పోటీగా కార్యక్రమాలు చేస్తూ సోషల్ మీడియా వేదికగానే కాకుండా బహిరంగంగా కూడా మా నాయకుడు గొప్పంటే మా నాయకుడు గొప్పని విమర్శించుకొంటున్న దాఖలాలు అనేకం ఉన్నాయి. నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, ఆయన తనయుడు వై.ప్రణయ్‌రెడ్డి వర్గీయులు ఒకవైపు, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి ఆయన తన యుడు వై.భీమరెడ్డి వర్గీయులు మరోవైపు, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వై.మధుసూదన్‌రెడ్డి ఆయన సోదరుడి కుమారుడు వై.నిఖిల్‌రెడ్డి వర్గీయులు ఇంకోవైపు ఎవరివారు యమునాతీరే అన్న చందంగా కార్యక్రమాలు చేపడు తున్నారు. మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ఆయన సోదరుడైన వై.మధు సూదన్‌రెడ్డి మధ్య విభేదాలు తీవ్రమై పోలీసు కేసుల వరకు వెళ్లడం విశేషం గా చెప్పాలి. ముఖ్య నేతల మధ్య గత ఎన్నికలకు ముందు నుండే నియోజక వర్గంలో వర్గపోరు ఉండగా ఎన్నికల తరువాత మరింత బలపడి నేడు తీవ్రరూపం దాల్చిందని పరిశీలకులు చెబుతున్నారు. అయితే రాష్ట్రంలో వైసీ పీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పటి వరకు గడిచిన మూడున్నరేళ్ల కాలంలో నియోజకవర్గంలో నేతల మధ్య వర్గపోరును, అభిప్రాయ భేదాలను రూపుమాపి ఒక్క తాటిపైకి తీసుకురావడానికి పార్టీ అధిష్టానం ప్రయత్నించిన దాఖలాలు కూడా లేవని కార్యకర్తలు వాపోతున్నారు. ముం దస్తు ఎన్నికలు వచ్చే అవకాశం ఉం డటంతో ఇప్పుడు హడావుడిగా సమీక్షా సమావేశాలు పెట్టి అందరూ కలిసికట్టుగా పని చేయాలని సూచించినంత మాత్రానా ఒరిగేదేమీలేదని చెబుతున్నారు. వర్గ పోరు, గ్రూపులు గ్రామ గ్రామాణ బలపడ్డాయని నాయకులు బయటకు ఐక్యతా రాగం తీసుకున్నా కార్యకర్తలు కలిసే పరిస్థితులు లేవని సీనియర్లు చెబుతున్నారు. పార్టీలో కష్టపడిన వారిని గుర్తించి వారికి పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ పదవులు అప్పగించకపోవడం కూడా వర్గ విభేదాలకు కారణమంటున్నారు. పార్టీలోని ముఖ్య నేతలందరినీ సమన్వయ పర్చి వారికి కూడా ప్రాధాన్యత కల్పిస్తూ వారి మాట చెల్లుబాటు అయ్యేలా చూడకపోతే వర్గపోరు సమసిపోదని చెబుతున్నారు. అధిష్టానం ఈ విషయాన్ని సీరియ స్‌గా పరిగణించకపోతే పార్టీలో నేతల మధ్య వర్గపోరు, అంతర్గత విభేదాలు ప్రతిపక్ష టీడీపీకు లాభం చేకూరుస్తుందని పలువురు పేరొ ్కంటున్నారు.

# పదోన్నతులపై పైరవీలకు చోటు

( మొదటి పేజీ తరవాయి ) విస్మరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. క్రమ సంఖ్య 40 పైన ఉన్న అధికారులను అనంత పరిసర మంలాలకు నియమించారు. జాబితాలో మొదట్లో ఉన్న వారికి సదీర్ఘప్రాంతాలకు పంపారు. పదోన్నతి తరువాత విధిగా స్థాన చలనం కల్పించాలి. అయితే వీటికి విరుద్ధంగా నిబంధనలు పాటించకుండా పైరవీలకు చోటిస్తూ 9 మందికి పనిచేసే చోటే పదోన్నతి కల్పించి, గత కొన్ని సంవత్సరాల నుండి మహిళా అధికారులు అనారోగ్యం కారణంగా బాధపడుతున్నప్పటికీ, దూర ప్రాంతాలకు నియమించబడడంపై ఇబ్బందులకు గురౌతున్నారు. ఇందులోనే ఒక మహిళా అధికారికి ప్రయాణం ప్రాణాపాయం అయినప్పటికీ తప్పని విధులుగా నిర్వహించడం బాధాకరవిషయమే అని రెవెన్యూ అధికార వర్గాలు తప్పుపడుతున్నాయి. అనంతపురం జిల్లాలో వివిధ రెవెన్యూ కార్యాలయాల్లో పని చేస్తున్న సీనియర్ సహాయకులకు నవంబర్ 24న రెగ్యులర్ డిప్యూటీ తహశీల్దార్లుగా పదోన్నతులు కల్పించారు. ఇందులో ఒక అధికారిపై శాఖాపరమైన క్రమశిక్షణ చర్యలు ఉన్నప్పటికీ వాటిని పరిగణలోకి తీసుకోకుండా రెగ్యులర్ డిప్యూటీ తహశీల్దార్‌గా పదోన్నతి కల్పించడంపై పైరవీలు చోటు చేసుకున్నాయనే చెప్పవచ్చు.

# కొండూరు వేణుతో ఎంఎల్‌సి భేటీ

( మొదటి పేజీ తరవాయి ) జరిగింది. ఆ తరువాత కూడా అవి నెరవేరలేదు. ఒకరిద్దరి వల్ల సఖ్యత కుదం లేదని కార్యకర్తల్లో అభిప్రాయాలు వున్న క్రమంలో తాజాగా వేణు వద్దకు వెళ్లి ఎంఎల్‌సి చర్చించడం విశేషం. పార్టీ పటిష్టతకు కలిసి పనిచే ద్దామని ఇక్బాల్ పేర్కొన్నారు. తమ ఇద్దరి మధ్య నెలకొన్న అఘాతానికి జరి గిన సంఘటనలు అందుకు కారకులు ఎవరెవరూ అన్న అంశాలపై మాట్లా డుకున్నారు. గతం మరిచి మరలా పార్టీ పటిష్టత కోసం పనిచేస్తూ ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ఎన్నికల్లో గెలిపించాలని వారు మాట్లాడుకున్నట్లు తెలిసింది. రెండు మూడు రోజుల్లో చిలమత్తూరు మం డలంలో జరిగే గడపగడప కార్యక్రమానికి హాజరు కావాలని ఎంఎల్‌సి ఇక్బా ల్ వేణును ఆహ్వానించగా ఆయన అంగీకరించినట్లు సమాచారం. అయి తే ఈ నెల 15న అసెంబ్లీ స్థాయి సమీక్షా సమావేశానికి రాయలసీమ ఇన్‌చార్జ్, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఇక్కడికి వచ్చిన తరువాతనే మాట్లాడి ఆ తరువాత కలిసి పనిచేయాలని వేణు వర్గీయులు నిశ్చయించినట్లు వారు చెబుతున్నారు. కార్యక్రమంలో నాయకులు నంజుండరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, తదితరులు వున్నారు.